# 'సర్' కు సహకరించండి

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ డా.జి.లక్ష్మీశ
- జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ

**విజయవాడ, జూన్ 3 (ఆంధ్రప్రభ) :** భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కు పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తున్నామని.. ఈ ప్రక్రియ విజయవంతానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సర్ పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఓటర్ల జాబితా సమగ్ర సవరణకు సంబంధించి జిల్లాస్థాయిలో కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లకు శిక్షణతో పాటు సన్నద్ధత కార్యకలాపాలు ఈ నెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను పోలింగ్ బూత్ స్థాయి బీఎల్‌వోలకు అందజేసి ఈ నెల 15వ తేదీ నుంచి జులై 14వ తేదీ వరకు సమాచారాన్ని సేకరించనున్నట్లు తెలిపారు. జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అబ్జెక్షన్ల స్వీకరణ ఉంటుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబర్ 22న తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్‌ఏ)ను నియమించుకోవాల్సిందిగా కోరారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకమని, దోష రహిత ఓటర్ల జాబితా లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జరుగుతున్న కృషికి రాజకీయ పక్షాలు సహకరించాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1,792 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. కొత్తగా 129 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, సీహెచ్ చిట్టిబాబు (తెదేపా), తరుణ్ కాకాని (భాజపా), జె.శ్రీనివాస్ (జనసే), యారడ్ల ఆంజనేయ రెడ్డి (వైఎస్ఆర్‌సీపీ), కె.పరమేశ్వరరావు (ఏఏపీ), రాంమోహన్ రావు, టి.వెంకటేశ్వరరావు (బీఎస్‌పీ), డీవీ కృష్ణ (సీపీఐ-ఎం), కలెక్టరేట్ సమన్వయం విభాగం అధికారి అనుష్‌కుమార్, ఎన్నికల డీటీ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నేటి వేలం పాట రద్దు

**విజయవాడ బస్ స్టేషన్, జూన్ 3 (ఆంధ్రప్రభ):** పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లోని పార్సిల్ కార్యాలయంలో నేడు జరగవలసిన వేలంపాటను తాత్కాలికంగా రద్దు చేసినట్లు కమర్షియల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ మోషే ఒక ప్రకటనలో తెలిపారు. పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లోని పార్సిల్ విభాగంలో వదిలేసిన గుర్తింపు లేని పార్శిల తో పాటు వస్తువులను నాలుగవ తేదీ గురువారం ఉదయం పబ్లిక్ గా వేలం వేసేందుకు ప్రకటించిన సంగతి పాటకులకు తెలిసిందే. అయితే అనివార్య కారణాల వలన నేడు జరగవలసిన వేలంపాటను రద్దు చేస్తున్నట్టు ఆయన తెలియపరిచారు. అలాగే తదుపరి జరిగే వేలంపాటను ముందుగానే పత్రికా ముఖంగా తెలియజేయడం జరుగుతుందని మోషే ఒక ప్రకటనలో తెలిపారు.

# బుద్ధ వెంకన్నకు ఘన సత్కారం

- టీడీపీ జాతీయ ఉపాధ్యక్ష పదవికి అభినందనలు
- మర్యాదపూర్వకంగా కలిసిన మాల్లా సురేంద్ర
- పార్టీ సేవలకు ప్రశంసల వెల్లువ
- భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్ష



**భవానిపురం, జూన్ 3(ఆంధ్రప్రభ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్నను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్లా సురేంద్ర నేడు విజయవాడలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బుద్ధ వెంకన్నను శాలువాతో సత్కరించి, పార్టీ అభివృద్ధికి ఆయన అందిస్తున్న నిరంతర సేవలను కొనియాడారు. టీడీపీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తూ పార్టీ శ్రేణులకు స్ఫూర్తిగా నిలుస్తున్న బుద్ధ వెంకన్నకు జాతీయ స్థాయి బాధ్యతలు దక్కడం అభినందనీయమని మల్లా సురేంద్ర పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు, పార్టీకి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్లు వేగి పరమేశ్వరరావు, బొడెడ శ్రీను, మల్లా రవికుమార్, ఆళ్ల మంగరాజు తదితరులు పాల్గొని బుద్ధ వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమం లక్ష్యంగా నాయకులు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బాధితుడి కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత




**భవానిపురం, జూన్ 3(ఆంధ్రప్రభ):** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ ఓ సీ ను బుధవారం ఎన్డీఏ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, టీడీపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి పచ్చవ మల్లికార్జున తో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. 42 వ డివిజన్ భవానిపురం కు చెందిన కేశవ రమేష్ (57) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతనికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 5 లక్షల ఎల్ ఓ సీ ను అందజేశారు. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేయడంతో బాధితుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా కు కృతజ్ఞతలు తెలిపారు.


**CHANGE OF NAME**

I, **SARDAR KHAN DOUZI,** (OLD NAME) S/o. DAWOOD KHAN DOUZI, R/o.10/786, HABEEBULLA STREET, KADAPA, YSR DISTRICT 516001, A.P, INDIA Hence I have Changed My Name to **SARDAR ALI KHAN DOUZI,** (NEW NAME) S/o.DAWOOD KHAN DOUZI, Hereafter My Name is Known As **SARDAR ALI KHAN DOUZI,** (NEW NAME) S/o. DAWOOD KHAN DOUZI.

**CHANGE OF NAME**

I, **BHARATULA SRI LALITHA,** (OLD NAME) W/o. BHARATULA VIJAY, R/O. 40-9/1-13, VASAVAYA NAGAR, BENZ CIRCLE, VIJAYAWADA, NTR DISTRICT, 520010, A.P, INDIA Hence I have Changed My Name to **BHARATULA ANANTHA SRI LALITHA,** (NEW NAME) W/o BHARATULA VIJAY, Hereafter My Name is Known As **BHARATULA ANANTHA SRI LALITHA,** (NEW NAME) W/o BHARATULA VIJAY.

**10th MEMO MISSING**

I, **ILAVARAPU SATEESH** S/o I.Pullaiah, R/o.Konijerla Village, Gampala gudem Mandalam, NTR District, AP., I lost my Secondary School Certificate, Reg No. **1112135541** ZPH School, Nemali. while I was travaling from Konijerla to vijaywada bus journey 10th class marks memo missing, If anyone found please send above address.

**CHANGE OF NAME**

I, **Purnakanti Dayamanimma** ( old name) W/o. **Purnakanti Timothy** R/o # 5-84, Near Police Station, Penuganchiprolu, NTR district, A.P. India. My name has been changed to **PURNAKANTI DAYAMANI** (New name). Here after my name known as **PURNAKANTI DAYAMANI.**

**Capital MMACC Society Limited**

Regd.No.AMC/KNA/DCO/2018/09

#27-12-34,1st Floor,BSN Reddy Complex,Gudavalli vari Veedi,Governorpet Near Buckinghampet Post office,Vijayawada-520002 PH:0866 2577323

**మహాజనసభ నోటీసు మరియు ఆహ్వానం**

Capital MMACC Society Limited వారి 8 వ మహాజనసభ సమావేశము 27.06.2026, శనివారం, సాయంత్రం 5.00 గం॥లకు విజయవాడ గాంధీనగర్‌లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కళ్యాణ మండపం నందు ఈక్రింది ఉదహరించిన అంశములను చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున సొసైటీ సభ్యులందరు మహాజనసభలో పాల్గొని మహాజనసభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.

**చర్చనీయాంశములు :**

1. To consider the Annual Financial Budgets and longterm perspective plan and Annual operational plan 2026-27.
2. To consider the Annual Report of activitives of the society for the year 2025-26
3. To Receive,consider and adopt the Statutory Audit report and Statement of accounts along with Income and Expenditure account submitted by Statutory Auditor M/s. K.V.Brahmum & Co.,for the year 2025-26.
4. To approve Distribution of Net profit / Surplus for the year 2025-26
5. To consider appointment of Statutory Auditor for the year 2026-27 and fix remuneration.
6. To review on overdue loans of the society.
7. To approve the remuneration paid / payable to the Directors and Internal Auditors of the society.
8. To approve the recruitment of Internal Auditors of the Society.
9. To approve for payment of Interest on Share Capital to the members for F.Y.2025-26
10. Approval of various resolutions passed by Board of Directors and Committees for the year 2025-26.
11. Ratification of Expenditure spend beyond the Budget for the year 2025-26
12. To approve for welfare expenses incurred for members of the Society for the year 2025-26.
13. Appointment of Dispute Settlement Committee,Arbitration Committee and Elders Committee for the year 2026-27.
14. To approve the cases referred to Dispute Settlement Committe and orders passed by them.
15. To ratify the action of the board in enhancing the revised loan limits in respect of individual borrowers and group borrowers as per loaning policy framed under Bye-Law - no.18(a)
16. To review and approve loans and advances availed by member of Board of Directors and their family members
17. To review actual utilization of Reserves and other funds.
18. To Review and approve for providing various Provisions and utilization of those provisions during the financial year 2025-26.
19. Any other matter with the prior permission from the chair

Place : vijayawada
Dated : 04.06.2026

For & on behalf of Board of Directors
(E.Krishnaveni)
SECRETARY

ఇండియన్ బ్యాంక్ — ALLAHABAD

కంచికచర్ల బ్రాంచి, 9-32, గొట్టుముక్కల రోడ్డు, కంచికచర్ల, ఎన్.టి.ఆర్ జిల్లా.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**Notice of sale under Rule 6(2) & 8(6) of The Security Interest (Enforcement Rules) 2002 under The Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002**

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, **కంచికచర్ల బ్రాంచి** యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా/ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే"** మరియు **"అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై విక్రయించబడునని యావన్మందికి ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఇందుమూలముగా సూచించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు చెల్లించాల్సిన బకాయిలు, తదుపరి వడ్డీ ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వాటిపై ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని రికవరీ చేయడానికి.

**ఈ వేలం తేది మరియు సమయం: 14-07-2026, ఉ.11.00 గం. నుండి సా.05.00 గం. వరకు**

నోడల్ బ్యాంక్ అకౌంట్ నెం. & అకౌంట్ పేరు: 6125500634 - ఈ-ఆక్షన్ ఇ.యం.డి అకౌంట్, విజయవాడ జోన్ బ్రాంచి పేరు & ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచి, ఐ.ఎఫ్.ఎస్.సి: IDIB 000 G001

ఆస్తులను మరియు సంబంధిత డాక్యుమెంట్స్‌ను తనిఖీ చేయు తేది మరియు సమయం: 10-06-2026 నుండి 12-07-2026 మధ్యన ఉ.10.00 గం. నుండి సా.04.00 గం. వరకు

టెండర్ ఫామ్ తో పాటు కె.వై.సి డాక్యుమెంట్లు సమర్పించుటకు తేది మరియు సమయం: 10-06-2026 నుండి 12-07-2026 మధ్యన ఉ.10.00 గం. నుండి సా. 04.00 గం. వరకు

ఇ.యం.డి సొమ్మును గ్లోబల్ ఇ.యం.డి వాలెట్‌లో ట్రాన్స్‌ఫర్ చేయుటకు చివరి తేది: 14-07-2026

ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1. శ్రీ ఆకుతోట చంద్రశేఖర్,** తండ్రి: ఆకుతోట సత్యనారాయణ, డి.నెం. 10-234, హనుమాన్ పేట, కంచికచర్ల, కంచికచర్ల మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా-521180. **2. శ్రీమతి ఆకుతోట చందన,** భర్త: ఆకుతోట చంద్రశేఖర్, డి.నెం. 10-234, హనుమాన్ పేట, కంచికచర్ల, కంచికచర్ల మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా-521180.

బ్యాంక్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తం: ది. 27.05.2026 నాటికి రూ. 65,57,372/- ప్లస్ రియలైజేషన్ తేది వరకు వడ్డీ & ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు

స్థిరాస్తి వివరములు

**ఆస్తి 1:** స్థిరాస్తి (స్థలం మరియు ఇల్లు) ఎన్.టి.ఆర్ జిల్లా, కంచికచర్ల ఎస్.ఆర్.ఓ మరియు మండలం, కంచికచర్ల గ్రామం, జుజ్జూరు రోడ్డు సమీపాన, ఆర్.ఎస్.నెం.364/2, కొత్త డోర్ నెం 8-345, అసెసెమెంట్ నెం. 1850 మరియు పాత డోర్ నెం 8-144/2, పాత అసెసెమెంట్ నెం. 1308 లో గల 244.76 చదరపు గజాల నివాస స్థలం మరియు దానిలో 244.76 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఇండిపెండెంట్ నివాస భవనం. **ఈ ఆస్తికి హద్దులు: తూర్పు:** నంబూరు సుబ్బారావు గారు మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** కుసుమంచి వెంకట కామేశ్వరరావు గారి ఆస్తి, **పడమర:** పాములపాటి శ్రీనివాసరావు గారు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు.

| | |
|---|---|
| ఆస్తి పై తాకట్టు రుణభారాలు : లేవు | రిజర్వు ధర: రూ. 36,51,000/- |
| ధరావత్తు : రూ. 3,65,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/- |
| ప్రాపర్టీ ఐడి.నెం: IDIB6826914231 | |

**ఆస్తి 2:** ఎన్.టి.ఆర్ జిల్లా, కంచికచర్ల ఎస్.ఆర్.ఓ మరియు మండలం, కంచికచర్ల గ్రామం, ఆర్.ఎస్.నెం.393/2ఎ1, ప్రస్తుత ఆర్.ఎస్.నెం.393/2ఎ1/1, డోర్ నెం 10-104/2ఎ లో గల 968.00 చదరపు గజాల వాణిజ్య స్థలం మరియు దానిలో 901.59 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న జి.ఐ షీట్ రూఫ్ షెడ్ తో కూడిన గోడౌన్. **ఈ ఆస్తికి హద్దులు: తూర్పు:** యమ లక్ష్మీ నరసమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** ఎన్.ఎస్.పి. కెనాల్ ఆస్తి, **పడమర:** పంచమర్తి సూర్యనారాయణ, **ఉత్తరం:** గొట్టుముక్కల రోడ్డు. **CERSAI SECURITY ID-400051180058, ASSET ID-200051179514**

| | |
|---|---|
| ఆస్తి పై తాకట్టు రుణభారాలు : లేవు | రిజర్వు ధర: రూ. 78,78,000/- |
| ధరావత్తు : రూ. 7,88,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/- |
| ప్రాపర్టీ ఐడి.నెం: IDIB6826914231A | |

(గమనిక : బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సంతకం సర్టిఫికేట్ అవసరం లేదు)

బిడ్డరు దారులు సంబంధిత ఈ-వేలం సర్వీసు ప్రొవైడర్ **PSB Alliance Pvt. Ltd.** వారి వెబ్‌సైట్ **(https://baanknet.com)** ను సందర్శించగలరు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి, సాంకేతిక సహాయం కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెం.**82912 20220**కి కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి, బయానా స్థితిని తెలుసుకొనుటకు support.baanknet@psballiance.com కు ఇమెయిల్‌లో సంప్రదిరచగలరు.

ఆస్తి వివరాలు మరియు ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు **https://baanknet.com** మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు దయచేసి **PSB Alliance Pvt. Ltd.** ను సంప్రదించండి. హెల్ప్ డెస్క్ నెం: **8291220220.**

బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఐడి నెంబర్లు ఉపయోగించి వెబ్‌సైట్ **https://baanknet.com** నందు సంప్రదించగలరు.

తేది: 30-05-2026
ప్రదేశము: కంచికచర్ల

అధీకృత అధికారి, సెల్: 9550885858
ఇండియన్ బ్యాంక్




Scanned with OKEN Scanner